


జిపిఎస్‌ను ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి - తాళ్లపూడి

సిపిఎస్ కంటే అత్యంత ప్రమాదకరమైన జిపిఎస్‌ను వర్తింప జేయాలనుకుంటున్న నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సిపిఎస్ ఉద్యోగుల ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి జోడాల వెంకటేశ్వరరావు అన్నారు. జిపిఎస్ విధానంలో ప్రభుత్వం ప్రతినెలా ఉద్యోగుల జీతం నుండి పది శాతం కట్ చేసి దీనికి మరో 10 శాతం మ్యాచింగ్ గ్రాంట్ జత చేసి మ్యాచువల్ ఫండ్స్‌లో పెడతామని ప్రభుత్వం చెబుతుందన్నారు. కాని అసల్లో ఇది సాధ్యం కాదన్నారు. అంతేకాకుండా ఉద్యోగి విరమణ అనంతరం టాక్స్ భారం కూడా పడుతుందన్నారు.చివరకు పింఛను కూడా అందే పరిస్థితి ఉండదన్నారు. ఎన్నికల హామీ మేరకు సిపిఎస్‌ను రద్దు చేయాలని, ఓపిఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

కేంద్రం విధానాల వల్లే రైతుల ఆత్మహత్యలు

- స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలి
- పంపుసెట్లకు మీటర్ల బిగింపు ఆపాలి
- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య



ర్యాలీ నిర్వహిస్తున్న ఏపి రైతు సంఘం నాయకులు, రైతులు

ప్రజాశక్తి - చాగల్లు

కేంద్రంలో మోడీ అనుసరిస్తున్న విధానాల వల్లే వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో ఉందని, రైతులు, కౌలురైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య అన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సదస్సు శుక్రవారం చాగల్లు సుబ్రహ్మణ్య మైదానంలో నిర్వహించారు. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు ఉండవల్లి కృష్ణారావు అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడారు. పంటలన్నింటికీ (ఆహార, వాణిజ్య, ఉద్యాన, సామాజిక వన పంటలు) సమగ్ర పంట ఉత్పత్తి వ్యయానికి 50 శాతం కలిపి చట్టబద్ధ కనీస మద్దతు ధరలను నిర్ణయించాలన్నారు. రైతులు, పేదల పాలిట ఉరితాడు లాంటి విద్యుత్ బిల్లును పార్లమెంటులో ఉపసంహరించాలని కోరారు. వ్యవసాయ పంపుసెట్లకు ప్రీపెయిడ్ స్మార్ట్ ఎలక్ట్రిసిటీ మీటర్లను బిగించరాదని డిమాండ్ చేశారు. కష్టపడి పండించిన పంటలకు కనీస ధరలు రాక నష్టాల్లో కూరుకుపోయిన రైతుల పంట రుణాలను రద్దు చేయాలన్నారు. కేరళ తరహా రైతు రుణ ఉపశమన చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించి రైతు ఆత్మహత్యలను అరికట్టాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లా సదస్సులో రైతాంగ సమస్యలపై తీర్మానాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తూర్పుగోదావరి జిల్లా కన్వీనర్ గారపాటి వెంకటసుబ్బారావు ప్రవేశపెట్టగా సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించింది. జిల్లా నలుమూలల నుంచి రైతులు హాజరయ్యారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.సుందర్‌బాబు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జువ్వల రాంబాబు రైతాంగ డిమాండ్లపై మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంకటాల బుద్ధయ్య, కొడవటి వెంకటరాయుడు, కొంకా నాగేశ్వరరావు, రామనాథం, మురళీకృష్ణ, కదారి ప్రభాకరరావు, ఉండవల్లి రామారావు, ఎం.శంకరం, కెకె.దుర్గారావు, నాయకులు పాల్గొన్నారు.

చాగల్లు షుగర్ ఫ్యాక్టరీని ప్రారంభించాలని రాస్తారోకో

చాగల్లు షుగర్ ఫ్యాక్టరీ తక్షణం ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం చాగల్లు సెంటర్‌లో ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య మాట్లాడారు. షుగర్ ఫ్యాక్టరీని తెరిపించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రతిపక్షంలో ఉండగా చాగల్లు ఫ్యాక్టరీని తెరిపించాలని డిమాండ్ చేసిన వారు, అధికారం వచ్చిన తరువాత మాటతప్పారన్నారు. ఈ ప్రాంత రైతాంగానికి, వ్యవసాయ కూలీలకు, కార్మికులకు, ఉపాధి కల్పిస్తున్న ఫ్యాక్టరీని తక్షణం ప్రారంభించాలన్నారు. లేకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు.


ప్రారంభిస్తున్న మంత్రి వనిత

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

కొవ్వూరు నియోజకవర్గంలో రూ.2.39 కోట్ల రుడా నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు హోం మంత్రి డాక్టర్ తానేటి వనిత ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.కొవ్వూరు మునిసిపాలిటీ పరిధిలో శుక్రవారం రుడా చైర్ పర్సన్ మేడపాటి షర్మిళారెడ్డితో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా హోం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కొవ్వూరు నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల కారణంగా కొవ్వూరు ఆదర్శప్రాయంగా నిలుస్తుందన్నారు. జగనన్న ప్రభుత్వంలో కొవ్వూరుకు ఒక బ్రాండ్ ఇమేజీను తీసుకొచ్చామని తెలిపారు. మునిసిపాలిటీలో లేని గ్రామాలు కూడా రుడా పరిధిలోకి రావడం వల్ల ఆ గ్రామాల రూపురేఖలు మారాయన్నారు. కొవ్వూరు మునిసిపాలిటీలో దాదాపు రూ.3 కోట్ల పనులు చేసేందుకు సహకరించిన రుడా చైర్మన్ షర్మిళా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తొతుల విజయ్‌విహార్ సెంటర్ నుంచి ఎల్ఐసి ఆఫీస్ జంక్షన్ వరకు దాదాపు రూ.50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన గ్రానైట్ క్లాడింగ్‌తో సెంట్రల్ మీడియన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గోదావరి మాత జంక్షన్ వద్ద సుమారు రూ.39 లక్షలతో ఏర్పాటు చేస్తున్న ఫౌంటెన్, ఆక్రలిక్ బోర్డు పనులను ప్రారంభించారు. రూ.1.50 కోట్లతో గోష్పాద క్షేత్రం వద్ద ఉన్న గోదావరి బండ్‌పై వాకింగ్ ట్రాక్, అలంకార విద్యుత్ దీపాలు మొదలగు సుందరీకరణ పనులను వనిత ప్రారంభించారు. రుడా చైర్ పర్సన్ షర్మిళా రెడ్డి మాట్లాడుతూ.. కొవ్వూరు నియోజకవర్గంలో హోం మంత్రి తానేటి వనిత చొరవతో మొదటి ఫేజ్ కింద రూ.2.39 కోట్ల విలువైన అభివృద్ధి పనులను చేపట్టామని తెలిపారు. హోం మంత్రి సూచనల మేరకు అభివృద్ధి పనులు చేశామన్నారు. భవిష్యత్‌లో కూడా మరిన్ని అభివృద్ధి పనులు నిర్వహిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మున్సిపల్ చైర్మన్ బావన రత్నకుమారి, మాజీ ఎంఎల్‌సి కోడూరి శివరామకృష్ణ, కౌన్సిలర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

బిసి కమ్యూనిటీ హాల్ స్థలం కబ్జా

ప్రశ్నించినందుకు బిసిల ప్రతినిధిపై దాడి

కడియం పోలీస్‌స్టేషన్‌లో నిందితులపై ఫిర్యాదు

ప్రజాశక్తి - కడియం

వెనుకబడిన వర్గాల కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని భూబకాసురులు కబ్జా చేసిన ఉదంతం బుర్రిలంక గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బిసిల ప్రతినిధులు తెలిపిన వివరాలమేరకు గ్రామంలో సర్వే నంబర్ 320/1గా గల ప్రభుత్వ భూమిని 2016లో అప్పటి ప్రభుత్వం బిసి కమ్యూనిటీ హాల్ కోసం కేటాయించింది. అప్పటి ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్యచౌదరి కమ్యూనిటీహాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కాని పనులు మాత్రం ప్రారంభంకాలేదు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఈ భూమికి సంబంధించి బుర్రిలంకకు చెందిన ఒక వ్యక్తి నకిలీ డాక్యుమెంట్లు సష్టించి, తన కుమారులతో కలిసి 2019లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. 2022లో మరోమారు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. దీనిపై మలసాని సుబ్బరాజు ప్రశ్నించారు. ఈ సమయంలో కబ్జాదారులు తనపై దాడి చేశారని, ఈ మేరకు కడియం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ భూమి అన్యాక్రాంతంపై కలెక్టర్, కడియం తహశీల్దార్ , కడియపులంక పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందించానని తెలిపారు. వెంటనే నిందితుల్ని అరెస్టు చేసి, ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని, కమ్యూనిటీ హాల్ నిర్మాంచాలని స్థానిక బిసి నాయకులు తానంకి ఏసు, నూనె వెంకటేశ్వరరావు, దండుమేను దుర్గయ్య, మలసాని గోవిందు, తుపాటి దుర్గాజీ తదితరులు తెలిపారు.


కబ్జాకు గురైన స్థలాన్ని పరిశీలిస్తు బిసి నాయకులు

నాన్న కానిస్టేబుల్.. కుమారుడు డిఎస్‌పి

ప్రజాశక్తి - కడియం



కడియం పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న చుక్కల రమణ కుమారుడు సూర్యకుమార్ జైళ్ల శాఖ డిఎస్‌పిగా ఉద్యోగం సాధించాడు. ప్రభుత్వ కొలువును లక్ష్యంగా పెట్టుకున్న సూర్యకుమార్ రూ.లక్షల్లో జీతం వచ్చే ఇన్ఫోసిస్ ఉద్యోగాన్ని వదులుకున్నాడు. పట్టుదలతో పోటీ పరీక్షలను ఎదుర్కొని, దేవాదాయ శాఖలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ఉద్యోగం పొందాడు. అయినా సంతృప్తి చెందని కుమార్ తండ్రి పని చేస్తున్న పోలీస్ శాఖలో ఉద్యోగం పొందాలనుకున్నాడు. దీనికోసం కృషి చేశాడు. గ్రూపు-1లో ర్యాంక్ సాధించాడు. జైళ్ల శాఖలో డిఎస్‌పిగా కొలువు సాధించినప్పటికీ సివిల్స్‌లో ముందుకెళ్లి ఉన్నత స్థానాన్ని చేరుకుంటానని సూర్యకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు సూర్యకుమార్‌ను అభినందించారు.


అధికారులకు సూచనలిస్తున్న కమిషనర్

ఆక్రమణలు తొలగించండి

అధికారులకు కమిషనర్ దినేష్‌కుమార్ ఆదేశం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ప్రధాన రహదారుల్లో ఆక్రమణలు తొలగించి ట్రాఫిక్ సజావుగా సాగేలా చూడాలని కమిషనర్ కె.దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రణాళికా విభాగం అధికారులతో నగరంలోని ఆనాల వెంకటఅప్పారావు రోడ్డు, జవహర్ లాల్ నెహ్రూ రోడ్డు, దానవాయిపేట ప్రాంతాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని ప్రధాన రహదారుల్లో రోడ్డును ఆక్రమించిన కట్టడాలను పరిశీలించారు. వాటిని తొలగించాలని తద్వార ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేయాలని అన్నారు. అలాగే శ్రీ వెంకటేశ్వరా జనరల్ మార్కెట్ దగ్గర ఏర్పాటు చేస్తున్న రోడ్డుకు అవసరమైన స్థలాన్ని సేకరించాలన్నారు. స్థలం ఇచ్చేవారికి టిడిఆర్ బాండ్లు విడుదల చేయాలన్నారు. ఆయన వెంట అసిస్టెంట్ కలెక్టర్ యశ్వంత్‌కుమార్, సిటీ ప్లానర్ వైవిబి.చంద్రబోస్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వరహాలు బాబు, అనితా జూలి, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ లక్ష్మి జ్యోతి తదితులు పాల్గొన్నారు.

కార్మికులు భద్రతా ప్రమాణాలు పాటించాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం


మాట్లాడుతున్న జడ్జి ప్రత్యూషకుమారి

కార్మికులు భద్రతా ప్రమాణాలను పాటిస్తూ విధులను నిర్వహించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రత్యూష కుమారి అన్నారు. శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, లేబర్ డిపార్ట్‌మెంట్ సమన్వయంతో స్థానిక ఆటోనగర్‌లో గల ది రాజమండ్రి పట్టణ మోటార్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో దుకాణాల్లో పనిచేస్తున్నా కార్మికులకు కార్మిక చట్టాలపై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్మికులు భద్రతా ప్రమాణాలను పాటిస్తూ పని చేయాలని సూచించారు. రాజ్యాంగంలో పొందుపరచిన ఉచిత మరియు నిర్బంద విద్యహక్కు చట్టం 2009 ప్రకారం 6 నుంచి 14 ఏళ్ల వయస్సు ఉన్న పిల్లలకు ఉచిత నిర్బంద విద్య పొందడం వారి హక్కు అని పేర్కొన్నారు.. ఈ వయస్సులో ఉన్న పిల్లలను కార్మికులుగా మార్చడం చట్ట రీత్యా నేరమన్నారు. అలా చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. కార్మికులందరు తప్పనిసరిగా ఈ-శ్రమ్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. తద్వారా పింఛను, ప్రమాద భీమా తదితర ప్రయోజనాలు పొందొచ్చన్నారు. అలాగే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ విధులను, ఉచిత న్యాయ సేవలను గురించి తెలిపారు. ఎలాంటి న్యాయ సమస్యలు ఉన్నా, అర్హత కలిగిన వారికి సంక్షేమ పథకాలు అందకపోయినా జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి సమస్యలకు పరిష్కరించుకోవచ్చని ఆమె తెలిపారు. న్యాయ సందేహాలకు ఉచిత న్యాయ సలహాలు కూడా పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో లేబర్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది ఎ.విజయప్రకాష్, ఎఎల్ఒ ఎం.లలితకుమారి, ఇతర ఎఎల్ఒలు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు. అనంతతరం స్థానిక గౌతమి జీవ కారుణ్య సంఘం వృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించారు. వసతులు పరిశీలించి, వృద్ధుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోషకాలతో కూడిన ఆహారం అందించాలని అధికారులకు సూచించారు.

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

ప్రజాశక్తి - గోపాలపురం

పంచాయతీ వార్డు ఎన్నికలు శాంతియుతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని అడిషనల్ ఎస్‌పి ఎస్ఆర్.రాజశేఖర్‌రాజు తెలిపారు. శుక్రవారం స్థానిక పెద్దగూడెం ఎంపిపి పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆయన పరివీలించారు. అలాగే గోపాలపురంలోని 12,16 వార్డుల ఎన్నికకు సంబంధించి ఎన్నికల నిర్వహణ, లెక్కింపు ప్రక్రియలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిఐలు ఎ.శ్రీనివాసరావు, నున్న రాజును ఆదేశించారు. పలు సూచనలు చేశారు. ఎన్నికల నేపథ్యంలో 144 సెక్షన్ అమల్లో ఉందని, గుంపులుగా తిరుగరాదని సూచించారు. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో శనివారం వర్షం కురిస్తే ఓటర్లు తడవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. కేంద్రాల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఆయన వెంట నల్లజర్ల ఎస్ఐ మూర్తి, ఎఎస్ఐ కె.శోభనాద్రి ఉన్నారు.

ఎన్నికల నిర్వహణ కోసం ఎనిమిది మంది అధికారులను నియమించామని ఎంపిడిఒ శ్రీదేవి తెలిపారు. ఇప్పటికే ఏర్పాట్లను పూర్తి చేశామని తెలిపారు. కేంద్రాలను రిటర్నింగ్ అధికారి పి.సోమశేఖర్, పంచాయతీ కార్యదర్శి చిన్న వెంకయ్యమ్మ పరిశీలించారు.

సిఎం పర్యటన వాయిదా : కలెక్టర్

ప్రజాశకి- రాజమహేంద్రవరం

నిడదవోలులో ఈ నెల 22న జరగాల్సిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పర్యటన వాయిదా పడిందని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధిక వర్షాలు నేపథ్యంలో ఆగస్ట్ 30కు వాయిదా పడినట్లు తెలిపారు.

రైసు మిల్లుల సిఎంఆర్‌ల పరిశీలన

ప్రజాశక్తి- కడియం

మండలంలోని దుళ్ల, మాధవరాయుడు పాలెం గ్రామాల్లో ఉన్న రైస్ మిల్లులలో సిఎం ఆర్‌లను తహశీల్దార్ సుజాత, సివిల్ సప్లయీస్ డిప్యూటీ తహశీల్దార్ ప్రభాకర్ శుక్రవారం పరిశీలించారు. రబీకి సంబంధించి దుళ్లలోని శ్రీలక్ష్మీ గణపతి రైస్ మిల్లు నుంచి 16 ఎకెసిలు సిఎంఆర్‌కు పంపించాల్సి ఉండగా, మొత్తం పంపించారన్నారు. మాధవరాయుడుపాలెంలోని సాయి శ్రీనివాసా రైస్ మిల్లు నుంచి 25 ఎకెసిలను పంపించాల్సి ఉండగా 20 పంపిచారన్నారు. మిగిలిన ఐదు ఎకెసిలు ఈ నెలాఖరునాటికి పంపిస్తామని యాజమాన్యం తెలిపిందన్నారు.

రహదారులు జలమయం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉండ్రాజవరంలో చిన్నపాటి చినుకులకే ప్రధాన రహదారులు జలమయమవుతున్నాయి. పోలీస్ స్టేషన్‌ను ఆనుకొని, వైఎస్ఆర్ క్రాంతి పథం కార్యాలయం మీదుగా తహశీల్దార్ కార్యాలయానికి నిత్యం అనేకమంది పాదచారులు, వాహనదారులు ప్రయాణిస్తుంటారు. పదినిమిషాల వర్షానికే ఈ రోడ్డు నీటితో నిండిపోతోంది. అలాగే సంత రోడ్డు, మోర్త, ఉండ్రాజవరం డంపింగ్ యార్డ్ వద్ద రోడ్డు, శాంతివనం, విద్యాశాఖ కార్యాలయం వద్ద రహదారుల్లో సైతం ఇదే పరిస్థితి చోటుచేసుకుంది. శుక్రవారం సుమారు గంటసేపు కురిసిన వర్షానికి ఈ రోడ్లు అన్నీ కాలువలను తలపించాయి. సంబంధిత అధికారులు స్పందించి, తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.


ఉండ్రాజవరంలో జలమయమైన రోడ్డు

కార్టూ'నిజం'



నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి - రాజానగరం

విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని విసి కె.పద్మరాజు అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం, బిట్ క్లబ్ ఆధ్వర్యంలో 'అప్ స్కిల్' అనే అంశంపై శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విసి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. సమాజంలో ఉన్నత స్థానాలకు చేరడానికి మంచి లక్షణాలను, విలువలను అలవర్చుకోవాలన్నారు. విద్యతో పాటు వివిధ స్కిల్స్‌ను పెంచుకోవాలన్నారు. ఇంటర్వ్యూల సమయంలో వాటి ఆధారంగానే ఉద్యోగాలు లభిస్తాయని ఉదాహరణలతో వివరించారు. బిట్ క్లబ్ ఆధ్వర్యంలో అప్ స్కిల్ పేరుతో నిర్వహిస్తున్న ఇటువంటి కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విభాగాధిపతి డాక్టర్ బి.కెజియారాణి మాట్లాడుతూ ఉద్యోగ నియామక ప్రక్రియలను ఫైనల్ ఇయర్ విద్యార్థులకు తెలియజేయడం కోసం అప్ స్కిల్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. దీనిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందిస్తామన్నారు. అనంతరం విద్యార్థులకు రాత పరీక్ష, టెక్నికల్, హెచ్ఆర్ ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పి.వెంకటేశ్వరరావు, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య పి.సురేష్‌వర్మ, ఐక్యూఎసి డైరెక్టర్ డాక్టర్ వి.పెర్సిస్, విభాగాధిపతి, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డి.దాసు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెంలో గడప గడపకూ మన ప్రభుత్వం

గోకవరం : మండలంలోని తిరుమలాయపాలెంలో శుక్రవారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు పాల్గొన్నారు. ఇంటింటా తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాల అమలుపై ఆరా తీశారు. గ్రామంలో తాగునీరు, విద్యుత్ సమస్య ఎక్కువగా ఉందని, రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించాలనిపలువురు విజ్ఞప్తి చేశారు. అలాగే గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, ఆర్‌బికె, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ సెంటర్లను ఆయన ప్రారంభించారు.

కాలువలో దూకిన వ్యక్తిని కాపాడిన పోలీసులు

ప్రజాశక్తి - గోపాలపురం

మద్యం మత్తులో పోలవరం కాలువలో దూకేసిన వ్యవసాయ కూలీని పోలీసులు కాపాడారు. ఈ ఘటన మండలంలోని పెద్దాపురం వంతెన వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని పెద్దాపురం గ్రామానికి చెందిన పెరుమళ్ల గణేష్ అదే గ్రామానికి చెందిన ఓ రైతు వద్ద వ్యవసాయ కూలీగా పనిచేస్తున్నాడు.. శుక్రవారం అధికంగా మద్యం సేవించాడు. సాయంత్రం రైతు వద్దకు వెళ్లి డబ్బులు కావాలని అడిగాడు. దీనికి రైతు నిరాకరించాడు. డబ్బులు ఇవ్వకుంటే దూకేస్తానంటూ బెదిరించి పక్కనే ఉన్న పోలవరం కుడి కాలవలో దూకేశాడు. గమనించిన రైతు సమాచారం ఇవ్వడంతో రక్షించేందుకు కొందరు కాలువలో దూకారు. అయితే యువకుడు వారికి సహకరించలేదు. ఇంతలో సమాచారం తెలుసుకున్న సిఐ అనసూరి శ్రీనివాసరావు తన సిబ్బందితో హుటాహుటిన చేరుకున్నారు. తాళ్లసాయంతో సిబ్బంది యువకుడిని కాపాడారు. దీనిపై సిఐ మాట్లాడుతూ బాధితుడిని పోలీస్ స్టేషన్ తరలించి కౌన్సెలింగ్ ఇస్తామన్నారు.

రాధేయపాలెం, భూపాలపట్నంలో మహాశక్తి కార్యక్రమం

ప్రజాశక్తి - రాజానగరం

రాజానగరం మండలం రాధేయపాలెం, భూపాలపట్నం గ్రామాల్లో టిడిపి నియోజకవర్గం ఇన్‌ఛార్జి బొడ్డు వెంకటరమణచౌదర ఆధ్వర్యంలో శుక్రవారం మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి మహాశక్తి కరపత్రాలు అందజేశారు. గ్రామంలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బొడ్డు మాట్లాడారు. స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు. టిడిపి అధికారంలోకొస్తేనే నిరుద్యోగులకు ఉద్యోగాలు, యువతకు భవిష్యత్తు ఉంటుంది చెప్పారు. ఆయన వెంట పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గంగిశెట్టి చంటిబాబు, తెలుగు యువత అధ్యక్షుడు కందుల బాబురాయుడు, జడ్‌పిటిసి మాజీ సభ్యులు కొల్లం రత్నం, తనకాల నాగేశ్వరరావు, మాజీ ఎంపిపి బత్తుల త్రిమూర్తులు మాజీ జిల్లా ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు వంకా మల్లిబాబు, మాజీ సర్పంచులు చిన వెంకట్రావు, బుడ్డిగ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

రాష్ట్రంలో ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని హోం మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రెండో వార్డులో పర్యటించారు. ఆమెకు మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ప్రజల నుంచి సమస్యలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాల అమలుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి వనిత మాట్లాడుతూ ఈ దేశంలో ఏ ముఖ్యమంత్రి ఆలోచించని విధంగా పేదల కోసం సిఎం జగన్ ఆలోచిస్తారన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలే దీనికి నిదర్శనమన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని సచివాలయ సిబ్బంది, అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.

ప్రచార ఆర్భాటాలకే ప్రభుత్వం పరిమితం

నిడదవోలు : ప్రచార ఆర్భాటాలకే ప్రభుత్వం పరిమితం అయ్యింది తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని జనసేన నాయకులు విమర్శించారు. నిడదవోలు పట్టణంలో జగనన్న కాలనీలను జనసేన నాయకులు శుక్రవారం సందర్శించారు. అక్కడ సమస్యలను, ప్రజల పడుతున్న ఇబ్బందులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ నివాసయోగ్యం కాని స్థలాలను లబ్ధిదారులకు అందజేసి నట్టేట ముంచారన్నారు. ఇళ్ల స్థలాలు అందించేందుకు కొన్నిచోట్ల వైసిపి నాయకులు డబ్బులు వసూలు చేశారన్నారు. ఇల్లు కట్టుకోకుంటే వెనక్కి తీసేసుకుంటామంటూ ప్రభుత్వం బెదిరిస్తుందన్నారు. జగనన్న కాలనీల్లో ఎక్కడా మౌలిక వసతులు లేవన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు పోలిరెడ్డి వెంకటరత్నం, పట్టణ నాయకులు రంగా రమేష్, చెన్నపురపు రాజా, బి.ప్రసాద్, బాలు, అచ్యుత పవన్, షబ్బీర్, శివ, నవీన్, నరేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

వార్డు ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి

ఉండ్రాజవరం : మండలంలో నేడు జరుగనున్న పంచాయతీ వార్డు ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రిటర్నింగ్ అధికారి కె.సరోజిని తెలిపారు. 131 ఓటర్లు ఉన్న దమ్మెన్ను 9వ వార్డుకు ఉప ఎన్నిక ఉదయం 7 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 1 ముగుస్తుందన్నారు. ముగ్గురు పోలింగ్ సిబ్బంది, అభ్యర్థికి ఇద్దరు చొప్పున నలుగురు పోలింగ్ ఏజెంట్లు ఉంటారనానరు. మధ్యాహ్నం రెండు గంటలకు లెక్కింపు ప్రారంభమై పూర్తి అయిన వెంటనే ఫలితాలు వెల్లడి చేస్తారని తెలిపారు. పోలింగ్ బూత్ వద్ద ఓటర్లకు బారికేడ్ ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.

నేరాలు ఘోరాలు

విద్యార్థినులతో అసభ్య ప్రవర్తన ప్రభుత్వ ఉపాధ్యాయునిపై కేసు

ప్రజాశక్తి-కొత్తపేట

విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించిన టీచర్‌పై కేసు నమోదు చేసినట్టు ఎఎస్‌ఐ డి.శశాంక తెలిపారు. వాడపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ టీచర్ రాయుడు వెంకటసత్యనారాయణ 8వ తరగతి విద్యార్థినిలతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని గత నెల 17న హెచ్‌ఎం చంద్రశేఖరానికి విద్యార్థినులు తెలిపారు. దీనిపై సత్యనారాయణను వివరణ కోరగా ప్రవర్తన మార్చుకుంటానని లిఖితపూర్వకంగా రాసి ఇచ్చాడు. ఈ నెల 7, 8, 9 తేదీల్లో పడాల చారిటబుల్ ట్రస్ట్, కృత ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో విద్యార్థినులు సత్యనారాయణ అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని తెలిపారు. దీంతో వారు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సంఘటనపై ప్రధానోపాధ్యాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎఎస్‌ఐ తెలిపారు.

ఆర్‌టిసి బస్సుకు తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

మండలంలోని జి.మేడపాడు వద్ద ఆర్‌టిసి బస్సు, బైకు ఢీకొన్న ప్రమాదంలో బైకుపై ఉన్న సప్పా సీతారామ్‌కు తీవ్ర గాయాలవగా బస్సుకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. శుక్రవారం రాజమండ్రి నుంచి కాకినాడ వెళుతున్న ఆర్‌టిసి బస్సు కెనాల్ రోడ్డుపైకి వేగంగా వచ్చి బైకును తప్పించేందుకు ఆర్‌టిసి డ్రైవర్ బస్సును కుడివైపుకు తిప్పగా గోదావరి కాలువ స్నానాల రేవులోనికి బస్సుకు దూసుకు పోయి మెట్లకు ఆనుకుని నిలిచిపోయింది. బస్సు టైర్‌కు పంచర్ అయి నిలిచిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. బైకుపై ఉన్న సీతారామ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. బస్సు డ్రైవర్ సమయస్ఫూర్తితో సడన్ బ్రేక్ వేశారు. బస్సులో సుమారు 40 మంది ప్రయాణం చేస్తుండగా వారిలో పలువురు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. బస్సు గోదావరి కాల్వలోకి దూసుకువెళ్ళి ఉంటే భారీ నష్టం జరిగి ఉండేది. గాయపడ్డ సీతారామ్‌ను సామర్లకోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బస్సులో ప్రయాణికులను వేరే బస్సు ఎక్కించి పంపించారు.

పోలీసులకు చిక్కిన చైన్ స్నాచర్

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

మహిళ మెడలో బంగారు గొలుసు తెంచుకుని పారిపోతున్న చైన్ స్నాచర్‌ను వెంబడించి సామర్లకోట ట్రాఫిక్ పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం ఉదయం సామర్లకోట సత్యనారాయణపురం ప్రాంతానికి చెందిన ఒక మహిళ రైల్వే స్టేషన్‌కు నడిచి వెళుతుండగా రైల్వే ఓవర్ బ్రిడ్జి కింద అప్పటికే పొంచి ఉన్న దొంగ ఆమె మెడలోని బంగారు పుస్తెలతాడును తెంపుకొని పరారయ్యాడు. మహిళ బిగ్గరగా కేకలు పెట్టడంతో వంతెనపై ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న పోలీసులు బైకుపై వెంటాడి నిందితుని పట్టుకున్నారు. కాకినాడ రూరల్ మండలం సర్పవరం గ్రామానికి చెందిన వల్లి రాజేష్‌గా గుర్తించారు. అతడు పాత నేరస్తుడని ట్రాఫిక్ ఎస్ఐ అడపా గరగారావు తెలిపారు.



ద్రాక్షారామ పోలీస్ స్టేషన్‌లో నేలపై జాతీయ పతాకాలు

నడిచే దారిలో పడేసిన జాతీయ పతాకాలు

నిబంధనలు పట్టించుకోని పోలీస్ స్టేషన్

ప్రజాశక్తి-రామచంద్రపురం

జాతీయ పతాకాన్ని ఎగురవేయడం వాటిని భద్రపరచడం వంటి నిబంధనలను పోలీసులే పట్టించుకోని వైనం ద్రాక్షారామలో వెలుగు చూసింది. వివరాలు ఇవి.. ఆగస్టు 15 సందర్భంగా అన్ని కార్యాలయాల్లోనూ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా అలంకరణకు ఏర్పాటుచేసిన జాతీయ జెండాలను తీసి భద్రపరచవలసి ఉంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎక్కడపడితే అక్కడ జాతీయ పతాకలో పడవేయడం, కాలితో తొక్కడం వంటివి చేయరాదని నిబంధనలు ఉన్నప్పటికీ ఇక్కడ పోలీస్ స్టేషన్లో అందరం నడిచే కారిడార్ లో జాతీయ జెండాలు ఇస్తాను రీతిగా పాడవేశారు. స్టేషనుకు వచ్చే పలువురు వీటిని గమనించకుండా తొక్కుకుంటూ తిరుగుతున్నారు. కనీసం నిబంధనలను పాటించని ద్రాక్షారామ పోలీస్ స్టేషన్ పరిస్థితులు చూసి పలువురు అంటున్నారు. చట్టాలను కాపాడాల్సిన పోలీసులు కనీసం జాతీయ జెండాలను పడవేసినా పట్టించుకోవటం లేదని పలువురు విమర్శిస్తున్నారు. పోలీసుల నిబంధన పాటించకపోతే ఇక సామాన్యంగా పరిస్థితి ఏమిటిని పలువురు ప్రశ్నిస్తున్నారు.దీనిఐ ద్రాక్షారామ ఎస్ఐ బి.వినోద్‌ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులో లేరు.

'ప్రజల కోసం పని చేసేవాడే నాయకుడు'

ప్రజాశక్తి-మండపేట

అధికారమైనా ప్రతిపక్షమైన ప్రజల కోసమే పనిచేసేవాడే నాయకుడని ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన రోడ్లు, టిడ్కో గృహాలు, కమ్యూనిటీ హాళ్ళ తదితర వాటిపై ప్రశ్నిస్తుంటే వాటికి సమాధానం చెప్పకుండా ఇసుక గురించే మాట్లాడుతున్నారని, మీ ప్రభుత్వంలోనే మీ అనుచరుడు అక్రమంగా ఇసుక తవ్వినందుకు జరిమానా విధిస్తే అతనినే మున్సిపల్ కో ఆప్షన్ సభ్యునిగా నియమించిన ఘనత మీదికాదా అని ప్రశ్నించారు. మండలంలోని కేశవరం, ద్వారపూడి, వేములపల్లిలలో అక్రమ గ్రావెల్ తవ్వకాలు చేసి కాలువ గట్లకు రెండులారీలు వేసి మిగిలిన గ్రావెల్ ఎక్కడకు తరలించారో తనకు తెలుసని మైనింగ్, రెవెన్యూ అధికారుల సమక్షంలో అవినీతి నిరూపించడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. సమావేశంలో పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు



పనులను పరిశీలిస్తున్న ఆర్ఎఒ

ఆయుష్ హాస్పిటల్ పనుల పరిశీలన

ప్రజాశక్తి - యానాం

యానాంలో నిర్మిస్తున్న ఆయుష్ హాస్పటల్‌ను పరిపాలన అధికారి మునిస్వామి శుక్రవారం పరిశీలించారు. గోపాల్ నగర్‌లో నిర్మిస్తున్న ఆయుష్ హాస్పటల్ని ప్రజా పనుల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. పనులను వేగవంతం చేసి అందుబాటులో తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజా పనుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీర సెల్వం, జెఇలు యాళ్ల వీరాస్వామి, పిల్లి భాస్కరరావు, కాంట్రాక్టర్లు వి.భాస్కరరాజు, గొర్రెల శ్రీనివాస్ పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారాలు తగవు

ప్రజాశక్తి - యానాం

యానాంలో కొంతమంది తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటానని మందపాటి భైరవమూర్తి హెచ్చరించారు. తనపై భూ కబ్జా ఆరోపణలు చేస్తున్నారని అవి నిజం కాదని భైరవమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. తాను 32 ఎకరాల భూమిని కబ్జా చేయలేదని కేవలం అక్కడ ఉన్నది 4 ఎకరాల 92 సెంట్లు మాత్రం ఉన్నదని అది కూడా న్యాయంగా కొని రిజిస్ట్రేషన్ చేయించుకున్నామన్నారు. కానీ కొంతమంది సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయడం, అధికారులకు తప్పుడు ఫిర్యాదులు చేస్తూ బురద జల్లుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎల్‌డిసికి హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవాలి

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఎల్‌డిసి, స్టోర్ కీపర్ ఉద్యోగాలకు ఈ నెల 27న నిర్వహించనున్న రాతపరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమ హాల్‌టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవాలని డిపిఆర్ఒ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే హాల్ టికెట్లు వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు.

పారిశుధ్య నిర్వహణపై అవగాహన

కరప : కరప గ్రామంలో వివిధ కాలనీల్లో శుక్రవారం ఫ్రైడే డ్రైడేపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంపిహెచ్ఒలు, హెచ్‌విలు, ఎఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు ఆధ్వర్యంలో నిర్వహించినట్టు మండల వైద్యాధికారి శ్రీనివాస్ నాయక్ తెలిపారు. కాలనీల్లో ఉన్న డ్రైనేజీలలో దోమలు వ్యాప్తి చెందకుండా మందులు పిచికారీ చేయడం, నాఫ్తలిన్ పిల్స్ వేయడం, ఇంటి ఆవరణలో ఉన్న చెత్తాచెదారం తొలగించి, కొబ్బరి బొండాలు, టైర్లు, రుబ్బురోలు నిలవ నీరు ఉండే ప్రదేశాలు లేకుండా, శుభ్రపరుచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు.

ముగిసిన సత్య విదియ వేడుకలు

అన్నవరం : అన్నవరం దేవస్థానంలో సత్యవిదియ వేడుకలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. స్వామివారి ప్రధాన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అనివేటి మండలంలో స్వామివారి సోమవారం ఉత్సవ ఉత్సవ మూర్తులను ఏర్పాటు చేశారు దేవస్థానం ఇఒ ఎస్.ఆజాద్, చైర్మన్ ఐవి.రోహిత్ పాలకమండలి సభ్యుల సమక్షంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కళాక్షేత్రం నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

రూ.20 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న రాగిరెడ్డి వెంకట జయరామ్ కుమార్ కళాక్షేత్ర పనులను వేగవంతం చేయాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్.నాగ నరసింహారావు ఆదేశించారు. శుక్రవారం ఆయన కళాక్షేత్ర నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. నిర్మాణాన్ని పూర్తి నాణ్యతా ప్రమాణాలతో, వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అక్కడే ఉన్న కాంట్రాక్టర్, స్మార్ట్ సిటీ అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ చివరి నాటికల్లా అన్ని పనులు పూర్తి చేసుకుని, వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కన్‌స్ట్రక్షన్ మేనేజర్ కామేష్, శ్రీ సూర్యరామ కన్స్ట్రక్షన్స్ ప్రతినిధులు ఉన్నారు.

కన్వర్టబుల్ స్టేడియం పనుల పరిశీలన

స్మార్ట్ సిటీ నిధులతో చేపట్టిన కన్వర్టబుల్ స్టేడియం నిర్మాణ పనులను నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్‌జనాగ నరసింహారావు పరిశీలించారు. రూ.8.20 కోట్ల వ్యయంతో సురేష్ నగర్‌లో దీనిని నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 1200 సీట్ల సామర్థ్యంతో ఈ కన్వర్టబుల్ స్టేడియం నిర్మాణం జరుగుతోందన్నారు. బాస్కెట్‌బాల్, వాలీబాల్, త్రోబాల్, షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించేందుకు వీలుగా స్టేడియం నిర్మాణం జరుగుతోందన్నారు. పనులను మరింత వేగవంతం చేసి త్వరలో వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు.

మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ మంజూరు చేస్తామని అధికమొత్తంలో సొమ్ములు వసూలు చేసే మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఫుడ్ సేఫ్టీ కంట్రోలర్ బి.శ్రీనివాసు కోరారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఈ మధ్యకాలంలో కొంతమంది అధికారులుగా, ఏజెంట్లుగా చలామణి అవుతూ వ్యాపారస్తుల నుంచి పెద్ద మొత్తంలో సొమ్ములు వసూలు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. పెద్దాపురం పట్టణానికి చెందిన సానాబత్తుల దుర్గాప్రసాద్, ఫుడ్ సేఫ్టీ లైసన్సులు ఇప్పిస్తానని వ్యాపారుల నుంచి రూ.వేలు కాజేసినట్టు తమ విచారణలో తేలిందన్నారు. అతడిపై పెద్దాపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. వ్యాపారస్తులు తమకు కావలసిన అనుమతి పత్రాలకు తమ కార్యాలయంలో సంప్రదించాలని, మోసగాళ్ల మాయలో పడవద్దని సూచించారు. ఏదైనా వివరాలకు ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కెవి.సుబ్బారావు, సెల్ నెంబర్ 9494297564, ఫుడ్ కంట్రోలర్ 99896 88699 నెంబర్లలో సంప్రదించవచ్చునని తెలిపారు.

జార్జిపేట సర్పంచ్ ఉప ఎన్నికకు ఏర్పాట్లు

ప్రజాశక్తి- తాళ్లరేవు

జార్జిపేట పంచాయతీ సర్పంచ్ ఉప ఎన్నికకు సంబంధించి సర్వం సిద్ధం చేసినట్లు ఎంపిడిఒ ఎం.అనుపమ తెలిపారు. పంచాయతీలో 1,769 మంది పురుష ఓటర్లు, 1,725 మంది మహిళా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పంచాయతీ పరిధిలో 14 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ బూత్‌కు ఒక పోలింగ్ అధికారి(పిఒ) అసిస్టెంట్ పోలింగ్ అధికారి(ఎపిఒ) ఇతర పోలింగ్ అధికారులు (ఒపిఒ) ఉంటారని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి సుమారు 80 మంది సిబ్బందితోపాటు 84 మంది పోలీసులను ఆయా పోలింగ్ బూత్‌ల వద్ద ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కోరంగి ఎస్ఐ. పి.శ్రీనివాస్ కుమార్ పర్యవేక్షణలో భారీ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. జార్జిపేట పంచాయతీ ఎన్నికలకు రిటర్నింగ్ అధికారిగా విద్యాసాగర్ కుమార్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా వరలక్ష్మీ వ్యవహరించనున్నారు.

వైద్యురాలి అనుచిత వ్యాఖ్యలతో ఆశాల ధర్నా

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు సిహెచ్‌సి పిల్లల వైద్యురాలు స్నేహలత ఆశ వర్కర్లపై అనుచిత వ్యాఖ్యలు చేశారని సిహెచ్‌సి వద్ద శుక్రవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ మాట్లాడారు. జూలై 27న తాళ్ళరేవు సిహెచ్‌సిలో జరిగిన ఒక సమావేశంలో పిల్లల వైద్యురాలు స్నేహలత ఆశ వర్కర్లపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. దీనిపై సిహెచ్‌సి సూపరింటెండెంట్ పి.శిరీషకు జూలై 31న ఫిర్యాదు చేశామని తెలిపారు. మూడు రోజుల క్రితం ధర్నా చేస్తున్నట్లు నోటీసు ఇచ్చినా ఎటువంటి సమాధానం రాకపోవడంతో ధర్నాకు దిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు సుమారు గంటసేపు మెయిన్ రోడ్డుపై ధర్నా చేశారు. వైద్యురాలు స్నేహలత బయటికి వచ్చి సమాధానం చెప్పాలని నినాదాలు చేశారు డిమాండ్ చేశారు. దీంతో సూపరింటెండెంట్ పి.శిరీషతో కలిసి వైద్యురాలు స్నేహలత వారితో చర్చించారు. ఆశ వర్కర్లకు క్షమాపణ తెలపడంతో వారు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు, తాళ్లరేవు మాజీ సర్పంచ్ వాసంశెట్టి శ్రీనివాస్, సిహెచ్‌సి డైరెక్టర్ అద్దంకి లక్ష్మీనారాయణ, పొన్నాడ భైరవమూర్తి, గంజా సూరిబాబు, ఆశ వర్కర్ యూనియన్ నాయకులు నాగలక్ష్మి, అనంతలక్ష్మి, జయ పుష్ప, భవాని, కళావతి, యు.అనంతలక్ష్మి, శారదా దేవి, జి.శ్రీదేవి పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ఆశ వర్కర్లు

జిల్లాలో 91 శాతం ఓటరు జాబితా సవరణ పూర్తి

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సంక్షిప్త సవరణలో భాగంగా 1,641 పోలింగ్ కేంద్రాల్లో ఇంటింటి సర్వే ఇప్పటి వరకు 91 శాతం పూర్తయిందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపా రు. శుక్రవారం అమరావతి నుంచి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా 26 జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ జాబితా సవరణ ప్రక్రియ అంశాల పురోగతిపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో 1,641 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని ఎన్నికల జనాభా నిష్పత్తి 739 నమోదైందన్నారు. ఇప్పటివరకు ఇంటింటి సర్వేలో భాగంగా రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 86.45 శాతం, ముమ్మిడివరంలో 92.10 శాతం, అమలాపురంలో 96.58 శాతం, రాజోలు 96.82 శాతం, పి గన్నవరం లో 86.08 శాతం, కొత్తపేటలో 87.55 శాతం, మండపేట అసెంబ్లీ నియోజ క వర్గంలో 92.38 శాతం మేర ఇంటింటి సర్వే పూర్తికాబడిందన్నారు. బిఎల్ఒ యాప్ లో 66 శాతం ఇంటింటి సర్వే ప్రక్రియ పూర్తయిం దని ఆయన తెలిపారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల నమోదు అధికారులైన డిఆర్‌డిఎ పీడీ వి.శివశంకర్ ప్రసాద్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎస్.సుధా సాగర్, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ సాధికారత అధికారి జివి.సత్యవాణి, కొత్తపేట తహశీల్దార్ జిడి.కిషోర్ బాబు, సెక్షన్ సూపరింటెండెంట్ రమణకుమారి సిబ్బంది పాల్గొన్నారు.

ఇవిఎం, వివిప్యాట్ల గొడౌన్ తనిఖీ

స్థానిక ఎయిమ్స్ ఇంజినీరింగ్ కళాశాల నందు గొడౌన్‌లో ఉన్న ఇవిఎం, వివిప్యాట్లను శుక్రవారం రెవెన్యూ, ఎన్నికల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తనిఖీ చేశారు. ముందుగా గొడౌన్‌కు వేసిన తాళం సీలును పరిశీలించారు. అనంతరం గొడౌన్‌లో భద్రపరిచిన ఇవిఎంలు, వివి ప్యాట్లను ఆయన పరిశీలించారు. అదేవిధంగా సిసి కెమెరాలను పరిశీలించారు. ఇవిఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి, అధికారులను భద్రతా చర్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రతకు చర్యలు తీసుకోవాలని అధి కారులను ఆదేశించారు.

పంట నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి-ఆలమూరు

రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి బోసుబాబు తెలిపారు. పెద్దపళ్ళలో ఆయన వరి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంట నమోదులో ఉత్పన్నమయ్యే సమస్యలను అడిగి తెలుసుకుని పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఇ పంట నమోదుకు రైతుల పొలం పాస్ బుక్, ఆధార్, ఫోన్ నెంబర్, ఏ పంట సాగు చేస్తున్నారనేది ఆయా గ్రామాల్లో ఆర్‌బికెలో సంప్రదించాలన్నారు. అలాగే కౌలు రైతులయితే భూ యజమాని అనుమతితో కూడిన సిసిఆర్‌సి కార్డుతో ఆర్‌బికెలో సంప్రదించాలన్నారు. పంట నమోదు చేసుకోని రైతులకు పంట నష్టపరిహారం, ధాన్యం అమ్మకాలకు కనీస మద్దతు ధరచ పథకాలు వర్తించవని అన్నారు. కార్యక్రమంలో ఆలమూరు సహాయ వ్యవసాయ సంచాలకులు కాకి నాగేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ లావణ్య, పలువురు వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో చేసిన సేవలతోనే గుర్తింపు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం



తహాశీల్దార్ వెంకటేశ్వరి ని సత్కరిస్తున్న దృశ్యం

విధి నిర్వహణలో ఉద్యో గులు చేసిన సేవలు గుర్తింపునిస్తాయని డాక్టర్ వైఎస్ఆర్ హార్టీకల్చర్ యూనివర్శిటీ బోర్డు సభ్యుడు జిన్నూరి వెంకటేశ్వరరావు అన్నారు.జగనన్న సురక్ష, వరదల సమయంలో చేసిన సేవలకు గుర్తింపుగా తహాశీల్దార్ జవ్వాది వెంకటేశ్వరి కి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా ఉత్తమ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ వెంకటేశ్వరిని జిన్నూరి వెంకటేశ్వరరావు, ఎంపిటిసి సభ్యురాలు వంగా గిరిజాకుమారిలు దుశ్శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తహాశీల్దార్ వెంకటేశ్వరరి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శీలం సూరిబాబు, ఎఎస్ఒ, గుర్లింక సద్గురుప్రసాద్, విఆర్ఒ, సూర్యకుమారి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

నా క్లయింటు అయిన **Dr. Avapati Rajasekhar,** S/o. **Sri Satyanarayana Murthy,** రాజమహేంద్రవరం వారి సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు **శ్రీమతి కొమనపల్లి దిబోరా సునీత,** W/o. **రణవీర ప్రతాప్ సిన్హా** గారి వద్ద నుండి యాదిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని కొనుగోలు చేయుటకు అగ్రిమెంటు చేసుకొని యున్నారు. సదరాస్తి విషయమై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు ఉన్న నేటి నుండి వారం రోజుల లోపులో వారి అభ్యంతరములను లిఖిత రూపంలో యీ దిగువ అడ్రస్సు నందు తెలుపవలెను. లేని యెడల సదరు షెడ్యూలు ఆస్తిని నిర్వివాద నిష్పేచీ ఆస్తిగా ఎంచబడును, నష్టపోవుదురు అని యావన్మందికి యీ ప్రకటన పూర్వకంగా తెలియచేయడమైనది.

షెడ్యూలు

తూ॥గో॥జిల్లా, రాజమండ్రి రూరల్ మండలం, ధవళేశ్వరం గ్రామపంచాయితీకి చెందిన ధవళేశ్వరం గ్రామం తాలూకు **R.S. No. 212/2B, 0.7 cts, 212/3, 0.10 cts, R.S. No. 215/5, 0.21 cts, R.S. No. 212/6, 0.06 cts** వెరశి మొత్తం Ac. 0.42 cts కు కొలతలు, హద్దులు.

Ist Part: R.S. No. 212/2B:
EAST: కొమనపల్లి దిబోరా సునీత R.S. No. 212/3 "130" లింకులు. **SOUTH:** కొమనపల్లి దిబోరా సునీత R.S. No. 215 "41" లింకులు. **WEST:** National Highway "130" లింకులు. **NORTH:** R.S. No. 217, "56" లింకులు.
యీ హద్దుల మధ్యస్తమైన *Ac. 0.06 cts* భూమి, సమస్త యీజిమెంటు హక్కులతో సహా.

IInd Part: R.S. No. 212/3:
EAST: కొమనపల్లి దిబోరా సునీత "130" లింకులు. **SOUTH:** కొమనపల్లి దిబోరా సునీత "80" లింకులు. **WEST:** నేటిరోజున మీకు నేను అమ్ముతున్న R.S.No. 212/2B, "130" లింకులు. **NORTH:** R.S. No. 217, "77" లింకులు.
యీ హద్దుల మధ్యస్తమైన *Ac. 0.10 cts* భూమి, సమస్త యీజిమెంటు హక్కులతో సహా.

IIIrd Part: R.S. No. 212/5:
EAST: కొమనపల్లి దిబోరా సునీత R.S No. 212/6, "130" లింకులు. **SOUTH:** R.S. No. 215, "157" లింకులు. **WEST:** R.S. No. 212/3, సరిహద్దు, "130" లింకులు. **NORTH:** R.S. No. 217, "157" లింకులు.
యీ హద్దుల మధ్యస్తమైన *Ac. 0.20 cts* భూమి, సమస్త యీజిమెంటు హక్కులతో సహా.

IVth Part: R.S. No. 212/6:
EAST: గట్టి చంద్రమ్మ గారి వ్యవసాయ భూమి "130" లింకులు. **SOUTH:** కొమనపల్లి దిబోరా సునీత R.S. No. 215, "50" లింకులు. **WEST:** R.S. No. 212/3, "130" లింకులు. **NORTH:** R.S. No. 217, "41" లింకులు.
యీ హద్దుల మధ్యస్తమైన *Ac. 0.06 cts* భూమి, సమస్త యీజిమెంటు హక్కులతో సహా.

K.L.R.PRAKASH
Advocate/ Notary
Krishna Nagar, Seethampeta
Rajahmundry Rajahmundry
Dt: 19-8-23 Cell: 8639631123

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ

ఇంజనీరింగు విభాగము

టెండర్ కమ్ వేలము నోటీసు నెం. 1008/2023-ఇ3, తేది. 18-08-2023

టెండరు కమ్ వేలము నోటీసు

ఈ దిగువ నుదహరించిన పనులకు టెండరు కమ్ వేలము నిర్వహించుటకు సీలు వేసిన టెండర్లు రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కమిషనరు వారిచే లేక వారిచే అధికారము పొందిన వారిచే దిగువ నుదహరించిన రీతికి టెండర్లు స్వీకరించబడును. టెండర్లు ది. 24-08-2023వ తేదీ మధ్యాహ్నం గం॥ 1.00ల వరకు స్వీకరించి అదేరోజు మధ్యాహ్నం గం॥ 4.00 ని॥లకు టెండరుదార్లు సమక్షమున వేలము నిర్వహించబడును.

1. టెండరు షెడ్యూలు కమ్ ఆక్షన్ షరతులు ఖరీదు మరియు ధరావత్తు సొమ్మును నగరపాలక సంస్థ ట్రెజరీ నందు చలానా రూపంలో గాని లేక డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో చెల్లించుటకు మరియు దరఖాస్తులు చేయుటకు ఆఖరు తేదీ. 23-08-2023 (మధ్యాహ్నం గం॥ 4.00ల వరకు)
2. టెండరు షెడ్యూలు కమ్ వేలము షరతులు ఇచ్చు తేదీ. 23-08-2023 (మధ్యాహ్నం గం॥ 5.00ల వరకు) టెండరు కమ్ వేలము షరతులు మరియు ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయము నుండి తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పని పేరు	అంచనా విలువ (రూ)	ధరావత్తు (రూ)	టెండరు షెడ్యూలు ఖరీదు (రూ)
1	5వ డివిజనులో వై-జంక్షను వద్ద పాత మంగుళూరు టైలు రూఫ్ భవనమును పడగొట్టి ఖాళీ స్థలమును అప్పగించుటకు	20,999/-	5,000/-	100/-

సం/- **సూపరింటెండింగ్ ఇంజనీరు**
నగరపాలక సంస్థ, రాజమహేంద్రవరం

పురపాలక సంఘ కార్యాలయం - కొవ్వూరు

ఆర్.ఓ.సి.నెం. 70(8)/2023/ఇ1 తేది.18-08-2023

ఇ-ప్రొక్యూర్‌మెంటు టెండరు నోటీసు

కొవ్వూరు పురపాలక సంఘ సాధారణ నిధులతో మొత్తము రూ.10.53 లక్షల విలువ గల మూడు పనులు చేయుటకు టెండర్లను ఇ-ప్రొక్యూరుమెంటు ప్లాట్ ఫామ్ ద్వారా ప్రకటించబడినది. వివరములకు http://tender.e-procurement.gov.in దర్శించండి.

1) బిడ్ డాక్యుమెంటు డైన్‌లోడ్ మొదలు : తేది 18-08-2023న ఉదయం గం॥11:30ల నుండి
2) బిడ్ డాక్యుమెంటు డైన్‌లోడ్ ముగింపు : తేది 02-09-2023న సాయంత్రం గం॥4:00ల వరకు
3) టెండర్లు దాఖలు చేయుటకు ముగింపు : తేది 02-09-2023న సాయంత్రం గం॥4:30ల వరకు
4) టెండర్లు తెరచుట : తేది 02-09-2023న సాయంత్రం గం॥6:00ల నుండి

సం/- **బి.శ్రీకాంత్,** కమీషనరు, కొవ్వూరు పురపాలక సంఘము

పాస్‌పోర్టు పోయినది

తూర్పు గోదావరి జిల్లా, నల్లజర్ల మండలం, నల్లజర్ల గ్రామం వేమనమంద వేణుగోపాలరాజు, తండ్రి: నాగరాజు అను నేను ది.06-08-2023వ తేదీన నా ఒరిజినల్ పాస్‌పోర్టు నెం. **E1406923** ను తీసుకొని మోటారు సైకిల్ మీద నల్లజర్ల సెంటరుకు జిరాక్సు తీసుకొనుటకు వెళ్ళుచుండగా పడిపోయినది. కావున దొరికిన వారు ఈ క్రింది నెంబరుకు తెలియజేయ వలసినదిగా కోరుచున్నాను.

వేమనమంద వేణుగోపాలరాజు
తండ్రి: నాగరాజు, నల్లజర్ల, తూర్పు గోదావరి జిల్లా.
సెల్: 96521 32333

దస్తావేజు పడిపోయినది

పెనుమల్లు గంధిరెడ్డి అనే గంగిరెడ్డి, తండ్రి: సత్తిరెడ్డి అను నాకు చెందిన పిఠాపురం సబ్ రిజిష్ట్రర్ కార్యాలయంలో ది.14-08-1985లో నమోదు కాబడిన **దస్తావేజు నెం. 2967/1985** ఒరిజినల్ దస్తావేజు ది.02-05-2023వ తేదీన కవరులో పెట్టుకుని నా ఇంటి నుండి కొత్తపల్లిలోని డిసిసిబి బ్రాంచికి సైకిల్‌పై వెళ్లగా సదరు కవరు బ్యాంకు వద్దకు వెళ్ళి చూడగా దారి మధ్యలో ఎక్కడో పడిపోయినది. చుట్టుప్రక్కల ఎంత వెతికినా దొరకలేదు. దొరికినవారు ఈక్రింది చిరునామాలో అందజేయగలరు.

పెనుమల్లు గంధిరెడ్డి @ గంగిరెడ్డి
S/o. సత్తిరెడ్డి, నాగులాపల్లి గ్రామం
యు.కొత్తపల్లి మండలం, కాకినాడ జిల్లా.
సెల్: 7780661685

మహారాజశ్రీ విజయనగరం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

OS 67/2021

Between:
Jada Venkannababu ....Plaintiff
And:
Sagi Sitaramaraju & Others...Defendants

D2. Tadi Subbireddi, S/o Veerreddi, D.No.6-13, Pedd Noothi street, Aarthamuru Village, Mandapeta Mandal, East Godavari Disitrict.

పై నెంబరు కేసులో వాది మీకు అనేకసార్లు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపినా మీరు తీసుకోనందున పై నెంబరు కేసు తే 11-09-2023దీకి మీకు నోటీసు నిమిత్తం వాయిదా ఉన్నది. పై కేసులో మీకు ఆక్షేపణలున్న ఎడల పై కోర్టులో మీకు **తే 11-09-2023దీన ఉదయం 10-30 గంటల**కు హాజరై మనవి చేసుకోవలెను. లేనిచో పై దావా మీ పరోక్షమందు తీర్మానించబడును.

ఇట్లు
J. Bheemasena Rao
Advocate for Petitioner
Vizianagaram
Cell: 9441053628

మహారాజశ్రీ విజయనగరం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

IA 528/2020 : OS 67/2021

Between:
Jada Venkannababu ....Plaintiff
And:
Sagi Sitaramaraju & Others...Defendants

D2. Tadi Subbireddi, S/o Veerreddi, D.No.6-13, Pedd Noothi street, Aarthamuru Village, Mandapeta Mandal, East Godavari District.

పై నెంబరు కేసులో వాది మీకు అనేకసార్లు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపినా మీరు తీసుకోనందున పై నెంబరు కేసు తే 11-09-2023దీకి మీకు నోటీసు నిమిత్తం వాయిదా ఉన్నది. పై కేసులో మీకు ఆక్షేపణలున్న ఎడల పై కోర్టులో మీకు **తే 11-09-2023దీన ఉదయం 10-30 గంటల**కు హాజరై మనవి చేసుకోవలెను. లేనిచో పై దావా మీ పరోక్షమందు తీర్మానించబడును.

ఇట్లు
J. Bheemasena Rao
Advocate for Petitioner
Vizianagaram
Cell: 9441053628

In The Court Of The Principal Senior Civil Judge :: Kakinada

(In The Matter Of Succession Of The Estate Of Late Sri Jittuka Kanthamma)

Succession O.P.No. 12/2023

Between:
1) Jithuka Appa Rao
2) Jithuka Venkata Rao
3) Jithuka Ranga Rao
4) Jithuka Chinna Rao
5) Kakara Satyanarayana
6) Kondepudi Kanthamma
7) Sodadasula Bhavani
8) Gandeti Ajay Kumar ***...Petitioners***

AND

The Branch Manager, State Bank Of India, Velangi, Karapa Mandal, Kakinada District. ***...Respondents***

పై నెంబరు పిటీషనులో జిత్తుక కాంతమ్మ గారు చనిపోయినందున ఆమె పేర్న గల SBI (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) వేళంగి బ్రాంచిలో గల ఎఫ్.డి.ఆర్లు అమౌంటును తీసుకొనుటకు గాను ఆమె వారసురాలు అయిన పిటీషనర్లు పిటీషనర్ల పేర్న సక్సేషన్ సర్టిఫికెట్ ఇప్పించమని కోరుచూ పై కోర్టు వారి ఎదుట పిటీషనర్లు పిటీషను దాఖలు చేసియున్నారు. కావున ఎవరికైననూ ఎట్టి అభ్యంతరములు ఉన్నచో అట్టి వారు పై కోర్టు వారి ఎదుట **ది.04-09-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు హాజరు అయ్యి ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను.** లేని ఎడల సదరు పిటీషను పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

Sl. No	Type of Account	Account No.	Principal Amount Rs. - Ps	Accrued Interest as on 26.06.2023 Rs. - Ps	Total Amount Rs. - Ps
1	SB	11504292488	73556-43	0	73556.43
2	FD	11504318259	158138-00	9562-00	167700-66
3	FD	37691755100	5216-00	566-76	5782-76
4	FD	11504318248	160865-00	9727-56	170592-56
5	FD	11504318237	160865-00	9727-56	170592-56
6	FD	11504318226	159271-00	9631-17	168902-17
7	FD	11504330413	139959-00	11285-37	151244-37
8	FD	11504330435	123578-00	16564-36	140142-36
9	FD	11504330424	123575-00	16564-36	140142-36
10	FD	11504330402	139959-00	11285-37	151244-37
11	FD	11504330399	139959-00	11285-37	151244-37
TOTAL			1384944-43	106200-54	1491144-97

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

బోయినపల్లి రాధాకృష్ణ
ఎ.అనిల్ కుమార్ రాజా, అడ్వకేట్,
డో.నెం.6-1-9, జవహర్ వీధి, కాకినాడ. సెల్: 94403 23951